అగ్రవర్ణ మహిళలకు ఆర్థిక చేయూత ఈబీసీ నేస్తం

విశాలాంధ్ర - అమలాపురం : అగ్రవర్ణాల మహిళలకు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి వర్చువల్ విధా నంలో రెండో విడత ఇబీసీ నేస్తం నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్హత కలిగిన మహిళలు సుస్థిర జీవనోపాదులు పొంది జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా ప్రవేశపెట్టిన మరో పథకమే ఈ బీసీ నేస్తమన్నారు. ఈ నిధులతో చిన్న తరహా కుటీర పరిశ్రమలు నెలకొల్పుకుని వారి కాళ్ళ మీద వారు నిలబడాలనేదే ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. వైయస్సార్ చేయూత వైయస్సార్ కాపు నేస్తం తరహాలోనే ఈ బీసీ నేస్తం అగ్రవర్ణాలపేదల అభ్యున్నతికై ఆవిర్భవించిందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే భరోసాను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పేదరికానికి కులం మతం ఉండవని గ్రహించి ఈ బీసీ నేస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆర్థికంగా వెనుకబడినవారిలో 45-60 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు ఈ పథకం ద్వారా ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం పొందుతున్నారని అన్నారు. ఈ రెండో విడత నిధుల విడుదల సంబంధించిన కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి. బటన్ నొక్కి నేరుగా మహిళల ఖాతాల్లో డిబిటి విధానంలో జమ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, రాష్ట్ర దృశ్యకళల అకాడమీ చైర్మన్ కే సత్య శైలజ, డీఆర్‌ఓ సిహెచ్ సత్తిబాబు, బీసీ సంక్షేమ అధికారి టి. వెంకటేశ్వర్లు, బీసీ కార్పొరేషన్ ప్రతినిధి జీ పణీంద్ర కుమార్, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాణాసంచా బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సామర్లకోట : పెదపూడి గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుళ్ల సంఘటనలో మృతి చెందిన పల్లపాటి శేషారావు, దోకుబుర్ర రాజు కుటుంబాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు ఎటువంటి పరిహారం అందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కుటుంబాల పిల్లల చదువుకు సంభందించి తనవంతు సహకారం అందించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజప్ప వెంట పట్టణ తెదేపా అధ్యక్షులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, అందుగుల జార్జి చక్రవర్తి, తాతపూడి కృష్ణబాబు, పోలిపల్లి బాబీ, మెండెం సత్రయ్య. గోళ్ళ సత్యనారాయణ, ఎమ్మార్పిఎస్ నాయకులు కాపవరపు కుమార్, తెలుగుదేశం సీనియర్ నాయకులు చాగండి గోపాలకృష్ణ, గుడాల శంకర్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే విగ్రహాన్ని తొలగించడం దౌర్జన్యం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమజిల్లా కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామంలో బిసిల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి రోజున ఆయన విగ్రహాన్ని దౌర్జన్యంగా తొలగించడం దుర్మార్గపు చర్య అని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామంలో ఈ నెల 11వ, తేదీ మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి రోజున ఆ మహనీయుని విగ్రహాన్ని తొలగించిన స్థలాన్ని బిసి నాయకుడు రెడ్డి సుబ్రహ్మణ్యం పరిశీలించారు. విగ్రహాన్ని తొలగించిన స్థలంలోనే మరో జ్యోతి రావు పూలే విగ్రహం తెచ్చి రెడ్డి సుబ్రహ్మణ్యం, ఇతర బిసి నాయకులు పూలమాలలతో నివాళులు అర్పించారు. పూలే వారసులుగా స్థానిక బీసీ సామాజిక వర్గీయులు ఆయన జయంతి వేడుకలను జరుపు కోవడం నేరంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణించడం దారుణం అని రెడ్డి సుబ్రహ్మణ్యం విమర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసిలు మేడిశెట్టి రవికుమార్, రెడ్డి రామకృష్ణ ,మాజీ ఎంపీపీ దాసరి వీర వెంకట సత్యనారాయణ, కొత్తపేట టిడిపి నాయకులు గుబ్బలమూర్తి, కముజు వెంకటేశ్వరరావు, కేదా శ్రీను, కాసా సాగర్, కుడుపూడి వెంకటేశ్వర్లు, పి. వెంకటేశ్వరరావు, స్థానికులు ఇళ్ల రాంబాబు, గుత్తుల కృష్ణమూర్తి, గుత్తుల కామరాజు, కొప్పిశెట్టి వాసు, నామాలు సత్యనారాయణ, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలకు ఉచితంగా మంచినీరు

విశాలాంధ్ర - ఆలమూరు : భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు త్రాగేందుకు అనువుగా లేకపోవడంతో వారి అవసరాలను గుర్తించిన కొత్తపేట నియోజకవర్గంలో ఆలమూరు మండలం చెముడులంక గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసు గత రెండేళ్లుగా ప్రతి ఇంటికి ఉచితంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన మంచినీటిని సరఫరాను చేస్తున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం ఆర్వో ప్లాంట్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రజలు ఎవ్వరు మంచినీటిని వృధా చేయొద్దని, చెముడులంక గ్రామ ప్రజలకు సరిపడే శుద్ధి చేసిన మంచినీటిని అన్నివేళలా తీసుకుని వెళ్లేందుకు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తమ్మన తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఉచితంగా గ్రామ పంచాయతీ ద్వారా ఉచితంగా మంచినీటిని అందించే ఏకైక గ్రామం చెముడులంకకే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దొండపాటి చంటి, మోటూరి సురేష్, గ్రామ వైకాపా అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు (బులిరెడ్డి), అడబాల వీర్రాజు, దొండపాటి శ్రీను, సుంకర శ్రీనివాసు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కరప మండలంలో 45 రామాలయాల నిర్మాణం

విశాలాంధ్ర - కరప : కరప మండలంలో వివిధ గ్రామాలలో నూతన రామాలయాల నిర్మాణానికి కాకినాడ రూరల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు శ్రీకారం చుట్టారని అన్నవరం దేవస్థానం డిఈఈ ఎన్.ఉదయకుమార్ తెలిపారు. కరప మండలాన్ని 45 రామాలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి శ్రీవాణి ట్రస్టు ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు అన్నవరం దేవస్థానం డిఈఈఎస్ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో 45 రామాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలను అందించినట్టు తెలిపారు. బుధవారం కరప మండలంలో జెడ్పీటీసీ వై.సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు తిరిగి మంజూరు పత్రాలు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభినయ, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు చింత ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ సాది ఆశాజ్యోతి కుమార్, రాఘవ, సత్తిబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర - గోపాలపురం : రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మరణించిన ఘటన గోపాలపురం గ్రామ శివారు లో చోటు చేసుకుంది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గోపాలపురం మండలం లో ప్రధాన రహదారిలో పొగాకు మొద్దుల ఫ్యాక్టరీ వద్ద మంగళవారం రాత్రి1.30 గంటల సమయంలో ప్రమాదం జరిగింది . కోమటిగుంటకు చెందిన పోలుగుమాటి నాగేంద్ర (29) పల్సర్ మోటారు సైకిల్ పై కోమటిగుంటకు వెళ్తుండగా ఎదురుగా నిర్లక్ష్యంగా వస్తున్న టాటా ఏస్ వ్యాన్ అతి వేగంగా వచ్చి నాగేంద్రను బలంగా ఢీకొట్టింది. నాగేంద్ర తలకు బలమైన గాయం కావడంతో పాటు కాళ్ళు విరగడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శవ పంచనామా నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ చెప్పారు.

కార్మికుల హక్కుల పరిరక్షణ, బీజేపీ కార్పొరేట్ విధానాలకు నిరసనగా

సీపీఐ, సీపీఎం ప్రజా చైతన్యయాత్ర

- మేడే భారీ ప్రదర్శన, బహిరంగ సభ
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ రాక

విశాలాంధ్రబ్యూరో-రాజమండ్రి : మోదీ ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మిక హక్కులు హరించబడ్డాయని వాటి పరిరక్షణ కోసం మేడే సందర్భంగా రాజమండ్రిలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తెలిపారు. బుధవారం స్థానిక మేస్త్రిల సమావేశం యూనియన్ అధ్యక్షులు కుంద్రపు రాంబాబు అధ్యక్షతన జరిగింది. ముందుగా మధు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. సిపిఐ, సిపిఎం సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగాన్ని, పార్లమెంట్‌ను పూర్తిగా అగౌరవపరిచారని పేర్కొన్నారు. ప్రపం చం మొత్తం అదానీ కుంభకోణం గురించి చర్చించుకుంటున్నా మోదీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని మండిపడ్డారు. అదానీ ఎపిసోడ్‌పై జాయింట్ పార్ల మెంటరీ కమిటీని వేయాలన్న డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య స్వరాన్ని మోదీ అణిచివేస్తున్నారని అన్నారు. ఓ పక్క నిత్యవసర ధరలు, గ్యాస్ ధరలు పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, ఉపాధ్యక్షులు పి.దేముడుబాబు, వెంకటరావు, కాళ్ళ అప్పల నాయుడు, నల్లా రామారావు తదితరులు ప్రసంగించారు.

విజయవంతంగా కోస్ట్‌గార్డ్-కాలుష్య విపత్తు స్పందన మాక్ డ్రిల్

విశాలాంధ్ర - కాకినాడ : భారతీయ తీరప్రాంత రక్షణ దళం తూర్పు రీజియన్ ఆధ్వర్యంలో కాకినాడ సముద్రపు ఒడ్డు నుంచి 20 కి.మీ. దూరంలో నిర్వహించిన రీజనల్ పొల్యూషన్ రెస్పాన్స్ ఎక్సర్‌సైజ్ (ఆర్‌పీరెక్స్-2023) విజయవంతమైనట్లు కాకినాడ ఇండియన్ కోస్ట్‌గార్డ్ స్టేషన్ కమాండింగ్ ఆఫీసర్ కమాండెంట్ జీవీ మాధవ్ తెలిపారు. బుధవారం ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఆధ్వర్యంలో సముద్రంలో కాలుష్య విపత్తు స్పందనపై మాక్ డ్రిల్ జరిగింది. ఒకవేళ ప్రమాదం కారణంగా ఆయిల్ ట్యాంకర్ నుంచి చమురు సముద్రంలోకి ఒలికిపోతే దాన్ని ప్రత్యేక సాంకేతికతతో తొలగించి, సురక్షితంగా ఒడ్డుకు చేర్చే విధానాన్ని మాక్‌డ్రిల్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కోస్ట్‌గార్డ్ మానవ వనరులు చూపిన ధైర్యసాహసాలు, శక్తిసామర్థ్యాలకు ఈ మాక్ డ్రిల్ ప్రతిబింబంగా నిలిచింది. అనంతరం కమాండెంట్ జీవీ మాధవ్ మీడియాతో మాట్లాడుతూ చమురు తెట్టును సముద్రపు జలాల నుంచి తొలగించడంలో కోస్ట్‌గార్డ్ యూనిట్లు, చమురు సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇతర భాగస్వామ్య సంస్థల శక్తిసామర్థ్యాలను పరీక్షించేందుకు ఈ ఎక్సర్‌సైజ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ అధికారులు డీఐజీ పోక్రియాల్, కమాండెంట్ టీఆర్‌కేరావు, కమాండెంట్ విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

సర్వమతాలకు సమాన ప్రాధాన్యత

హోం మంత్రి తానేటి వనిత

విశాలాంధ్ర -కొవ్వూరు : కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమం అందిస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సర్వమతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. కొవ్వూరు మండలంలోని ఐ.పంగిడిలో క్రిస్టియన్స్ ఆర్గనైజేషన్స్ నెట్ వర్క్ లీడర్ షిప్ కాన్ఫరెన్స్ లో హోంమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య ప్రసంగీకులు బ్రదర్ అనిల్ కుమార్ సభలో ప్రార్థనలు చేసి హోంమంత్రికి ఆశీర్వాదం అందించారు. అనంతరం కుల, మతాలకు అతీతంగా తమపై ప్రేమ, అనురాగాలు ఇలానే కొనసాగాలని మంత్రి కోరారు. భవిష్యత్ లో కూడా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉండాలని అందరూ ఆశీర్వాదించాలని కోరారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు కేవలం క్రైస్తవులకు మాత్రమే చెందినవారు కాదని, అన్ని కుల, మతాల్లో శాంతి స్థాపన కోసం పుట్టిన మహనీయుడని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి కోసం పుట్టిన మహనీయుడు చూపిన మార్గంలో అందరూ పయనించాలని, శత్రువులను మిత్రులుగా మార్చి వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువరు ఫాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

జనాలతో పాటు జనసైనికుల్లో అయోమయం

విశాలాంధ్ర - అనపర్తి : పవన్‌కు ఒక అవకాశం ఇవ్వండి అంటూ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో జనసైనికులు ఇంటింటికి తిరగడంతో ప్రజల్లో అయోమయం నెలకొంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోనివ్వను అంటూ పవన్ కళ్యాణ్ ప్రకటించడం వెనుక ఆంతర్యం ఏమిటో ఓ మాత్రం రాజకీయం తెలిసిన ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. దీంతో నియోజకవర్గ ప్రజలు జనసేన తీరుపై గుసగుసలాడుకుంటున్నారు. కనీసం 88 సీట్లలో గెలిస్తే కానీ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదని అలాంటప్పుడు టిడిపి తో పొత్తు పెట్టుకునే అవకాశం ఉన్న జనసేన 50 సీట్లలో కూడా పోటీ చేసే అవకాశం లేదని అలాంటప్పుడు ఒక అవకాశం ఎలా వస్తుందని ప్రజలు, ఇతర పార్టీల నాయకులు చలోక్తులు విసురుకుంటున్నారు. జనాలకే కాక జన సైనికులకు కూడా జనసేన పొత్తుపై ఒక క్లారిటీ లేదనే చర్చ జోరుగా సాగుతోంది. కేవలం ఏడాది మాత్రమే సాధారణ ఎన్నికలకు సమయం ఉండటంతో జనసేనాధి పతి పవన్ కళ్యాణ్ తమ నిర్ణయాన్ని త్వరగా ప్రకటించాలని జన సైనికులు, అభిమానులు కోరుకుంటున్నారు.

ఇక్కడి పోలీసుల తీరే వేరు

విశాలాంధ్ర - పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురంలో పోలీస్ బాస్‌లు విధులు వారికి తోచిన విధంగా నిర్వహిస్తున్నారని, స్టేషన్ లలో సెటిల్మెంట్‌లతో తీరిక లేదని ప్రజలు వాపోతున్నారు. న్యాయం కోసం వెళ్ళిన వారికి చుక్కలు చూపిస్తున్నారని, బాధితులు రోడ్ ఎక్కిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇక ట్రాఫిక్ విషయానికి వస్తే వన్ వే బారికేడ్ బోర్డులు దాతలు ఇస్తే అవి ఓ మూలన ఈ పోలీస్ బాస్‌లు పడేశారు. అవి తుప్పట్టిపోతే వాటికి వేలం వేయాలి తప్ప ప్రధాన రహదారుల్లో మాత్రం వీరు ఉపయోగించే పరిస్థితి కనిపించడం లేదు. ప్రతి నిత్యం వాహనదారులు ప్రయాణిస్తూ ట్రాఫిక్‌లో చిక్కుకుని ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వీరు ఎక్కడా ట్రాఫిక్ కంట్రోల్ చేసే పనిమాత్రం చెయ్యరు. నిత్యం సాయి బాబా గుడి సెంటర్, చర్చి సెంటర్, కూరగాయల మార్కెట్ సెంటర్, కోట గుమ్మం సెంటర్ ఎప్పుడూ రద్దీగా ఉండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. పోలీసులు మాత్రం ఎక్కడా తమ విధి నిర్వహణలో కనిపించరు. వాహనదారులు దిక్కుతోచని స్థితిలో ట్రాఫిక్‌లో చిక్కుకుని ఎలా ముందుకు వెళ్ళాలా అని ఆవేదనతో ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతం ఓ పక్క వన్ వేలో కల్వర్టు నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో వన్ వేని పోలీస్ బాస్‌లు మూసివేశారు. ఆ రహదారిని మూసివేయడంతో వాహనాలన్నీ ఒకే మార్గంలో ప్రయాణించడంతో ఎదురెదురుగా వాహనాలు రావడం, రోడ్డు విస్తరణ అంతగా లేకపోవడంతో ట్రాఫిక్ మరింత పెరిగిపోయి సుమారు అరగంట ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. ఓ పక్క మునిసిపల్ అధికారులు ప్రధాన రహదారుల్లో షాపులు, బిల్డింగులు నిర్మాణం కొత్తగా చేపట్టేవారికి పార్కింగ్ వదిలి నిర్మాణం చేపట్టాలని ప్లానింగ్‌లో చూపించకుండా జేబులు నింపుకుని వదిలేయడంతో షాపుల వద్ద పార్కింగ్ ప్లేస్ కనిపించదు. షాపింగ్ చేసే కస్టమర్లు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేసి గంటల తరబడి షాపింగ్ చేయడంతో ప్రయాణించే వాహనదారులు మరింత ఇబ్బంది పడుతున్నారు. పిఠాపురంలో ట్రాఫిక్ సమస్యను కంట్రోల్ చేసే సందర్భాలు మాత్రం లేకపోగా, ఒకే చోట గుమికూడి కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

పారిశుద్ధ్య కార్మికులపై అవగాహన లేని సచివాలయ సెక్రటరీలు

కార్మికులపై వేధింపులు మానుకోవాలి

పారిశుద్ధ్య కార్మికుల జిల్లా ప్రథమ మహాసభ కరపత్ర ఆవిష్కరణ

విశాలాంధ్ర - సామర్లకోట : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) సామర్లకోట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సామర్లకోటలో పురపాలక సంఘం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పట్ల కనీసం అవగాహన లేని సచివాలయ సెక్రటరీలకు కార్మికులను బదలాయించ డం వల్ల కార్మికులను తీవ్ర తర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ సెక్రటరీలు ఉద్యోగులైతే పారిశుద్ధ్య కార్మికులు ఉద్యోగులే అన్న సంగతి మరిచి ప్రవర్తిస్తున్నారని, సచివాలయం సెక్రెటరీ లను పర్మినెంట్ చేసి ఇంకా సంవత్సరం కాలం పూర్తవక ముందే కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని కార్మికులను వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని తగిన గుణపాఠం చెబుతామని ప్రసాద్ అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ ఏప్రిల్ 15వ తేదీన శనివారం కాకినాడలో అంగరంగ వైభవంగా జరగనున్నదని, ఈ మహాసభకు మున్సిపల్ కార్మికులు, పురపాలక సంఘం, నగర పంచాయతీ, వాటర్ వర్క్స్, డేటా ఆపరేటర్స్, పార్కు స్ట్రీట్ లైట్స్ తదితర రంగాలు కార్మికు లందరూ తరలిరావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, కామిరెడ్డి బోడకొండ, వెలిశెట్టి రామదాసు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ సామర్లకోట కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొత్స శ్రీను, కసింకోట కిషోర్ కుమార్, మిరియాల పెద్ద, సన్న శ్రీను, వేల్పుల సింహాచలం, బంగారు లక్ష్మి, ఆరుగుల పోలయ్య, ఆరుగుల నాగరాజు, మిరియాల మహేష్, కసింకోట ఆనందరావు, సింగంపల్లి నాని, కొలు కార్తీక్, అర్జున్‌రావు, మడగల రమణ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యంతో మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్న సీఎం

విశాలాంధ్ర - కాకినాడ : మద్యపాన నిషేధంపై మాట తప్పిన ప్రభుత్వ వైఖరి పై మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో సాలిపేట గర్ల్స్ హైస్కూల్ దగ్గర, పెట్రోల్ బంకు ఎదురుగా గల ప్రభుత్వ మద్యం షాపు వద్ద ప్రధాన కార్యదర్శి లీలా ప్రశాంతి, కార్యదర్శి గుత్తుల సూర్యావతితో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అన్న జగన్ రెడ్డి నేడు ప్రతి గ్రామంలో నాసిరకం మద్యం ఏరులై పారిస్తూ మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్నారని విమర్శించారు.ప్రతి ఏటా మద్యం అమ్మకాలు, ఆదాయం పెంచుకుంటూపోతూ మద్యపాన నిషేదానికి తూట్లు పొడిచారని అన్నారు. నాలుగేళ్లలో మద్యం అమ్మకాలు, కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడి రూ.38 వేల కోట్లు జగన్ మోహనరెడ్డి దోచుకున్నార, అధికారంలోకి రాగానే నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్స్ రద్దు చేసి, తన బినామీలు, వైసీపీ నేతలకు చెందిన డిస్టరీల్లో తయారైన కల్తీ బ్రాండ్లు విక్రయించి వేల కోట్లు దండుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ తీరుతోనే రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, నేరాలు,గృహ హింస, పెరిగిపోయాయని అన్నారు. మద్యపాన నిషేదం చేస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. మహిళల్ని మోసం చేసిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు మహిళలంతా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

వారసత్వ హక్కు అమలుగా పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం గొల్లప్రోలు కమిటీ మీసాల అన్నవరం అధ్యక్షతన స్థానిక గొల్లప్రోలులో నంది రాయి వీధిలో బుధ వారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ప్రారం భోత్సవం జరిగింది. ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, కాకినాడ జిల్లా సిపిఐ కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ హాజరయ్యారు. ముందుగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కేశవరపు అప్పలరాజు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరణ చేశారు. యూనియన్ కార్యాల యాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభం చేశారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ గొల్లప్రోలు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శాఖ కార్యాలయం ప్రారంభం ఆనందకరమని, కార్మికుల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా కార్మికుల యూనియన్ కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని అన్నారు. నగర పంచాయతీ లలో పిఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, అధికారులు స్పందించకుంటే భవిష్యత్తు కార్యాచరణ ఆందోళన నిర్వహిస్తామని ప్రసాద్ అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బోడకొండ మాట్లాడుతూ పేదల సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఏప్రిల్ 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు మోడీ హటావో- దేస్కో బచావో అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ జిల్లాలో ప్రజా ఉద్యమాలు ప్రారంభం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి గంప లోవ రత్నం, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిఠాపురం కమిటీ సీనియర్ నాయకులు బంగారు కన్నా, పోట్నూరి అప్పారావు, నీలపు పైడ్రాజు, పార్వతి, సింహాచలం, రాజు, మీసాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

అగ్రవర్ణ పేద మహిళలకు ఈబీసీ నేస్తం భరోసా

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం : జిల్లాలో వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా అగ్రవర్ణాల్లోని పేద మహిళలకు 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడతగా జిల్లాలో 19,782 మంది లబ్ధిదారులకు రు.29.67 కోట్లు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు డాక్టర్ కే. మాధవీలత, ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్ ఈబీసీ నేస్తం రాష్ట్ర స్థాయి కార్యక్రమం ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి హాజరై లబ్ధిదారుల ఖాతాలకు బటన్ నొక్కి ఆన్ లైన్ విధానంలో నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ సీ వెల్ఫేర్ అధికారి పి. సత్య రమేష్ , ఎస్.ఏ.బి. రాజకుమారి, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రెవిన్యూ, పోలీస్ శాఖల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర - అంబాజీపేట : అంబాజీపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా పోలీస్, రెవెన్యూ శాఖల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. ఈ మ్యాచ్లో రెవెన్యూ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. జిల్లా పోలీస్ జట్టు తొలుత బ్యాటింగ్ ప్రారంభించగా ఓపెనర్‌గా జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి ఫీల్డ్‌లోకి దిగి మ్యాచ్ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డిని కలెక్టర్ హిమాన్షు శుక్లా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

రబీ తర్వాత సేంద్రీయ పంటలను వేసుకోవాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రైతన్నలు రబీ పంటల కోతల అనంతరం ప్రకృతి వ్యవసాయ పంటలను నాటుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. జ్యోతి, ప్రకృతి వ్యవసాయ డిపిఎం జె. ఎలైజాలు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని రమణయ్యపేట గ్రామపంచాయతీ వద్ద పచ్చి రొట్ట, కూరగాయలు, చిరుధాన్యాలు మొదలగు 31 రకాల ప్రకృతి వ్యవసాయ విత్తనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి అనంతరం సాగుచేసిన పచ్చిరొట్ట వచ్చే పంటలకు ఎరువుగాను, పశువులకు మేతగాను కూడా వాడుకోవచ్చు అన్నారు. కాయకూరలు చిరుధాన్యాలు ద్వారా రైతన్న మంచి ఆరోగ్యంతో పాటు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ సాగును పొందిన వన పంటలు మధ్యలో కూడా సాగు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘురామకృష్ణరాజు, ఎంపీఈవో దాడిశెట్టి దివ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మజ్జి నాగేశ్వరరావు, కొండేటి రాజారత్నం,ముదర ఏసుబాబు, పొనగంటి వెంకటలక్ష్మి, సోమాల బుజ్జమ్మ, సన్నపు సత్యవేణి ఉన్నారు.

విస్తరణ పేరుతో పచ్చదనం మాయం

విశాలాంధ్ర - సీతానగరం : విస్తరణ పేరుతో పచ్చదనం మాయమవుతోంది. మండలంలో ముగ్గళ్ల నుండి కోరుకొండ 12కీమి, చినకొండేపూడి నుండి నాగంపల్లి 9కిమిల రోడ్లు కొన్ని నెలల క్రితం చుట్టూ పచ్చని చెట్లతో స్వాగతం పలికేలా ఆహ్లాదకరవాతావరణంలో రాకపోకలు సాగించే వారు. రోడ్ల విస్తరణ పేరుతో వందల చెట్లను వేలంపాట ద్వారా గుత్తేదారులు తొలగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పచ్చదనం ప్రగతికి మెట్లు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రకటనలు సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేసిన పనులు చెట్లను తొలగించి రోడ్లకు ఇరువైపుల రెండు పొరలుగా రెడ్ గ్రావెల్ వేసి ఆ పైన బ్లాక్ గ్రావెల్ వేసి రోలింగ్ చేసి మధ్య మధ్యలో తురలు వేసి చేతులు దులుపుకున్నారు. దీనితో రోడ్డుకు ఇరువైపుల వేసిన బ్లాక్ గ్రావెల్ పైకి లేచి మధ్యలో ఉన్న తారు రోడ్డు పై చేరి ద్విచక్రవాహనదారులు అనేక ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు, నాయకులు ఈ రోడ్ల పై దృష్టి సారించి కనీసం ఈ వేసవిలో నైన రోడ్ల పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బరియల్‌గ్రౌండ్‌లో చెత్త తొలగింపు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - కరప : కరప మండలం కురాడ గ్రామంలో గ్రామపంచాయతీ చెత్తతో కనుమరుగవుతున్న బరియల్ గ్రౌండ్ అనే వార్త మంగళవారం విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైంది. జిల్లా అధికారి విక్టర్ స్పందించి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రవికుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కార్యదర్శి బరియల్ గ్రౌండ్ ను శుభ్రం చేయించి చెత్తను తొలగించారు. పంచాయతీ చెత్తను డంపు చేయకుండా ఊరికి దూరంగా వేరే ప్రదేశంలో చెత్తను తరలిస్తున్నామని కార్యదర్శి పేర్కొన్నారు.

ఒలింపియాడ్ పరీక్షలలో సూర్య చంద్రకు పతకాల పంట

విశాలాంధ్ర - సీతానగరం : ఒలింపియాడ్ పరీక్షలలో సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు పతకాల పంట పండింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ సిల్వర్ జోన్ ఫౌండేషన్ నిర్వహించిన మేథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో మేథ్స్ పరీక్షలో లెవెల్ 2లో 71 విద్యార్థులు హాజరు కాగా 12 బంగారు, 14 వెండి, 9 కాంస్య పతకాలు సాధించారు. ఇంగ్లీష్ పరీక్షలో 43 విద్యార్థులు హజరు కాగా లెవెల్ 2లో 5 బంగారు, 7 వెండి, 6 కాంస్య పతకాలు సాధించారని అన్నారు. ఈ విజయం సాధించిన విద్యార్థులకు, దానికి కారణం అయిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కనికి రెడ్డి, హెచ్ఎం ఫణీంద్ర రావు, ఇన్‌చార్జి రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చాగల్లు మండల తహసీల్దారుగా రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండల తహసీల్దారుగా బుధవారం కె. రాజ్యలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆమె రాజమండ్రి కలెక్టర్ కార్యాలయంలో సేవలందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష అమలు చేస్తామని తెలిపారు . మండలంలోని నెలటూరు నందిగంపాడు గ్రామాలు రీ సర్వే పూర్తయ్యిందని, మండలంలోని మిగిలిన గ్రామాలు రీ సర్వే చేపడతామని తెలిపారు. నందిగంపాడు గ్రామంలో ప్రైవేట్ భూముల్లో సరిహద్దురాళ్లు వచ్చినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కే నిరంజన్ కుమార్, ఆర్ ఐ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

ఈబీసీ నేస్తం ద్వారా మండలంలో రూ.64 లక్షల95 వేలు జమ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వైయస్సార్ ఈబిసి నేస్తం ద్వారా మండలంలో433 మంది అగ్రవర్ణ పేద మహిళలకు రూ.64 లక్షల95వేల నగదు జమ చేసినట్లు పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు తెలిపారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన, ఎంపీపీ గంజిమల రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ ఇబిసీ నేస్తం కార్యక్రమానికి తెల్లం బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ, డ్వాక్రా రుణాలను సున్నా వడ్డీతో రుణమాఫీ చేస్తున్నారన్నారు. అనంతరం నమూనా చెక్కును ఈబిసి డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, పశ్చిమ డెల్టా బోర్డ్ చైర్మన్ గంజిమల దేవి , తాసిల్దార్ పి నాగమణి, ఏపిఎం సుబ్రహ్మణ్యం, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, రాజవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య, దిప్పకాయలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ సున్నం శాంతి కుమారి, సొసైటీ అధ్యక్షులు మంతెన సోమరాజు, ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు, చింత శ్రీదేవి, ఘంటసాల సీనమ్మ, కొండేపాటి చింతయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు

జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర - నిడమర్రు: రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఏదో ఒక పథకం అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేఅని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) సోదరుడు పుప్పాల కన్నబాబు అన్నారు. నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజా సంక్షేమ పథకాలను తెలియచేస్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్య కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు సంకు శ్రీను (కాన్వెంట్), వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వెల్లంకి నరేష్, బుసాల బాలాజీ, అలుమోలు గంగారం, సమయం కొండ, లక్ష్మి దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

ముసునూరులో: మా నమ్మకం నువ్వే జగన్ - జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ముసునూరు మండల వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన ఆధ్వ ర్యంలో బుధవారం మండలంలోని లోపూడి గ్రామంలో సర్పంచ్ పేరం కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గృహ సారథులు,కన్వీనర్‌లు,వాలంటీర్లు వైయస్ ఆర్ సిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొని ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్ స్టిక్కర్లు వేస్తున్నట్లు లోపూడి గ్రామ వైసీపీ అధ్యక్షులు బి.నరసింహారావు తెలిపారు.

భూసార పరీక్షల వారోత్సవాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు రైతు భరోసా కేంద్రం వద్ద భూసార పరీక్షల వారోత్సవాలు నిర్వహించినట్టు ఏవో బాలిన వెంకటేష్ బుధవారం తెలిపారు. ఈ ఏడాది నుండి మట్టి నమూనా సేకరించడం జరుగుతుంద న్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయటం జరుగుతుందన్నారు. సేకరించిన మట్టి నమూనాను వ్యవసాయక శాఖ ద్వారా కృష్ణాజిల్లాలోని గొల్లపూడి భూసార పరీక్ష కేంద్రంలో పంపి 15 రోజులలో ఫలితాలను పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. వ్యవసాయ సిబ్బందికి భూసార పరీక్షలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.

శ్రీ చైతన్యలో అబాకస్ నారధాన్ పోటీలు

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక ఏలూరు శాంతినగర్ శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ మంత్రి సత్యనారాయణ, శివకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లాస్థాయి అబాకస్, నారథాన్ పోటీలను నిర్వహించారు. జిల్లాస్థాయి పోటీలలో 8 బ్రాంచీల్లో 400 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలను బ్రాంచిలో మూడు లెవెల్స్ నిర్వహించి చివరిగా గ్రాండ్ ఫినాలే బుధవారం నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ మానిటరింగ్ ఆఫీసర్ ఎవిఎస్ఎన్ భాస్కర్ కుమార్,శ్రీ చైతన్య ఆల్ ఇండియా ప్రైమరీ ఎకడమిక్ కో- ఆర్డినేటర్ పద్మ, శారద, రిసోర్స్ పర్సన్స్ మహేష్,ఎం. సత్యనారాయణ, శ్రీచైతన్య రాజమండ్రి ఏజీఎం వై ఎస్ ఎస్, రీజనల్ ఇంచార్జ్ పార్థసారథి, హైస్కూల్ జోనల్ కో- ఆర్డి ఆర్డినేటర్ సి.హెచ్ ఉదయ్ భాస్కర్ విచ్చేశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పోటీ తత్వం, సృజనాత్మకత ఉన్నతమైన ఆలోచనశక్తి పెంపొందుతాయని కొని యాడారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులందరికీ ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

భూసార పరీక్షలపై శిక్షణ

విశాలాంధ్ర- కాళ్ళ : కాళ్ల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆకివీడు కె.ఎస్.ఎస్.శ్రీనివాస్ గ్రామ వ్యవసాయ సహాయకులకు భూసార పరీక్షలు పై శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పొలం నుండి భూసార పరీక్షలు నిర్వహించుటకు గాను మట్టి నమూనాలను సేకరించు విధానము గురించి తెలియజేశారు. తద్వారా ఎరువులు మోతాదును ఎలా నిర్ణయిస్తారు అనేదానిపై శిక్షణఇచ్చారు. మట్టి నమూనా సేకరణను చూపించుటకు గాను ఫీల్డ్ లెవల్ లో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కే.ఎస్.ఎస్. శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి సి.జయ వాసుకి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 22 నుండి అమ్మవార్ల జాతర

విశాలాంధ్ర- కాళ్ళ: మండల కేంద్రమైన కాళ్ళ గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవతలు శ్రీ మహంకాళమ్మ, వెంకమ్మ అమ్మవార్లు జాతర ఏప్రిల్ 22 తేదినుండి 30వతేది వరకు నిర్వహించినట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు. సందర్భంగా బుధవారం అమ్మవార్లకు పందిరిరాటు ముహూర్తం రావడంతో ఆలయం వద్ద పందిరి వేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇటీవల అమ్మవార్లను పూరి గుడిసెలో పెట్టు సందర్భంగా గ్రామ ఉత్సవ ఘనంగా నిర్వహించారు. అమ్మవార్ల జాతర ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా అమ్మవార్ల జాతర వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటపాటి వెంకట నాగేశ్వరరావు, సుంకర నాగేశ్వరరావు, బండి దొరయ్య, గ్రామ పెద్దలు, జాతరకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మహాప్రస్థాన వాహన సేవలు ఉచితమే

- రూ. 24.60 లక్షల విలువైన 3 మహాప్రస్థాన వాహనాలు
- వాహనాలను ప్రారంభించిన ఎంపీ కోటగిరి శ్రీధర్, కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ ఆసుపత్రులలో వివిధ వ్యాధులతో ఆసుపత్రుల్లో చేరి దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వారి పార్థీవ దేహాలను వారి సొంత గృహాలకు ఉచితంగా తరలించడానికి యంపి నిధులతో సమకూర్చిన 3 మహాప్రస్థాన వాహనాలను ఏలూరు పార్లమెంటు సభ్యులు కోటగిరి శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో రూ. 24.60 లక్షలు యంపి నిధులతో సమకూర్చిన 3 మహాప్రస్థాన వాహనాలను ప్రారంభ సందర్భంగా యంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణించిన వ్యక్తుల కుటుంబ ఆర్థిక కష్టాలను తగ్గించడానికి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మంచి ఆలోచనతో ఇచ్చిన సూచన మేరకు మహాప్రస్థాన వాహనాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. ఈ వాహనాలు జిల్లాలోని నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి ఏరియా ఆసుపత్రుల్లో ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఏరియా ఆసుపత్రుల పరిధిలోని పిహెచ్ సిల్లో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి పార్థివదేహాన్ని వారి సొంత గృహాలకు చేర్చడానికి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ తమ యంపి నిధుల నుంచి రూ. 24.60 లక్షలు వ్యయంతో 3 మహాప్రస్థాన వాహనాలను సమకూర్చడం అభినందనీయమన్నారు. ఏలూరు జిజిహెచ్ తోపాటు ఏరియా ఆసుపత్రులైన జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజివీడు ఏరియాల పరిధిలో నిరుపేదలకు మరణాలు సంభవిస్తే వారి పార్థీవదేహాన్ని వారి ఇంటికి పంపించడానికి ఎటువంటి సొమ్ము చెల్లించకుండా ఉచితంగా వాహన సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ ఎవిఆర్ మోహన్, అడిషనల్ డిఎంహెచ్ఓ రత్నకుమారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కమిషన్ సభ్యులుగా గంజిమలదేవి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యులుగా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గంజిమల దేవిని నియమించినట్లు పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు తెలిపారు. గంజి మల దేవి వైసిపి ప్రారంభం మొదలుకొని పార్టీలో కొనసాగుతూ పరింపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ గా వైసిపి తరఫున గెలుపొంది ఐదు సంవత్సరాలు ఆమె సేవలను సాగిస్తూ, జిల్లా ఛాంబర్ అధ్యక్షురాలుగా తన పదవిని కొనసాగించారు. అనంతరం పోలవరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. పార్టీని నమ్ముకుని ఉన్న ఈమెకు ముఖ్యమంత్రి జగన్ పశ్చిమ డెల్టా బోర్డ్ చైర్మన్ పదవి బాధ్యతలను అప్పజెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ నెంబర్‌గా పదవీ బాధ్యతలు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అప్పజెప్పినట్లు తెల్లం బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా గంజిమల దేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తనపై నమ్మకంతో తనకు అప్పజెప్పిన పదవి బాధ్యతలను కర్తవ్యంతో నిర్వహిస్తానని, తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జగన్ , శాసనసభ్యులు తెల్లం బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మహిళలు ఈమెను ఘనంగా సన్మానించారు.

ఆదివాసీ నాయకులపై తప్పుడు కేసులు తగదు

విశాలాంధ్ర -కుక్కునూరు: బోయ వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేసిన ఆదివాసీ సంఘాల నాయకులపై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధాలకు గురిచేయడం తగదని ఆదివాసీ సేన నాయకులు, లీగల్ అడ్వైజర్ ఊకె రవి హెచ్చరించారు. బుధవారం అమరవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో తోటి ఆదివాసి సంఘాల నాయకులను, ఉద్యోగస్తులను పోలీసులు విచారణ పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదని చెప్పారు. ఇటీవల కాలంలో ఏలూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి జిల్లాలో ఉన్న అమాయక ఆదివాసీలు, సంఘ నాయకులు, ఉద్యోగస్తులు, విద్యార్థుల మీద ఎమ్మెల్యేలు తప్పుడు కేసులు పెడుతూ ఉద్యమాలను అణచటానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారని రవి విమర్శించారు. పోలీసులతో ఉద్యమాన్ని అణచివేయలేరని, అలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు కుంచ ప్రసాద్, నాయకులు పూసం ప్రభాకర్, ఆదివాసిసేన మండల అధ్యక్షులు మడకం మారయ్య, రమణయ్య, బాలరాజు, నాగేష్ చొక్కాయ్య తదితరులు పాల్గొన్నారు.

నెలటూరులో మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర - చాగల్లు : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన గృహ సారథులతో కలిసి వాలంటీర్లు ప్రతి వ్యక్తి నుంచి ప్రభుత్వ పాలనపై అభిప్రాయం సేకరణ చేయాలని రాష్ట్ర హెూంశాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం విజయవంతం చేసేందుకు గృహ సారథులకు చాగల్లు మండలం నెలటూరు సీతారామ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మంత్రి వనిత మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించడానికి వాలంటీర్లకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. అనంతరం జగనన్న కిట్లను మంత్రి వనిత వాలంటీర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ట వీరాస్వామి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవఅధ్యక్షుడు జుట్టాఏడుకొండలు మండల అధ్యక్షుడు డాక్టర్ చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు. వైస్ ఎంపీపీ జజ్జవరపు రామచంద్రరావు. గ్రామ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాహుబలిలా పిలుపిచ్చిన కాపా

విశాలాంధ్ర-చాట్రాయి: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నూజివీడు సభకు గడిచిన 20ఏళ్ళుగా నాతో వున్న వారంతా తరలిరావాలని సోషల్ మీడియా ద్వారా పిలుపు నివ్వడం చర్చనీయాంశం అయింది.చంద్రబాబు సభను విజయవంతం చేయడానికి పార్టీ గ్రూపులను సమన్వయం చేయడానికి వచ్చిన జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయ లు, జిల్లా పార్టీ ఇంచార్జి మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నూజివీడు వచ్చి నూజివీడు ఎఎంసి మాజీ చైర్మన్ కాపాను కలవకుండానే ముద్రబోయిన వెంకటేశ్వరరావును,పర్వతనేని గంగాధర్ ను మాత్రమే కలిసారు. బాబు సభ విజయవంతం చేయడానికి వచ్చిన వారు సమన్వయం చేయడానికి ఇచ్చిన ప్రాధాన్యత ఏముందని కాపా వర్గం కారాలు మిరియాలు నూరుతోంది. ఈ నేపథ్యంలోనే బుధవారం మధ్యాహ్నం కాపా శ్రీనివాసరావు తాను ఒకే ఒక్కడిగా కూర్చుని మాట్లాడుతూ తన వెంట గడిచిన 20 ఏళ్లుగా తనను అభిమానిస్తూ ఉన్న వారంతా14వ తేదీ సాయంత్రం నూజివీడు లోని తన కార్యాలయం వద్దకు వచ్చి ర్యాలీగా చంద్రబాబుకు ఎదురేగి స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో చెక్క ర్లుకొడుతున్న వీడియో చర్చనీయాంశంగా మారింది. తనతో వచ్చే వారెవరో తరలి రావాలని కాపా బాహుబలి తరహా పిలుపునిచ్చారని పలువురంటున్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర - మామిడికుదురు : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని జిల్లా వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య కుమార్ అన్నారు. బుధ వారం మామిడికుదురు గ్రామంలో ఇంటింటికి వెళ్లి జగనన్న చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ గృహ యజమాని అనుమతితో స్టిక్కర్లను అంటించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందటంలో సంతృప్తిగా ఉన్నారా అని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కంచి శ్రీరామ్, కన్వీనర్ పిచ్చిక బల్లియ్య, యాండ్ర సత్యనారాయణ నైనాల సత్యమూర్తి, మజాహర్ అలీ, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేరవరంలో ఎన్ఎస్ఎస్ శిబిరం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని పేరవరం గ్రామంలో ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. ప్రయాగమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి ప్రయాగమూర్తి మాట్లాడుతూ 60 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉదయం నుండి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో వీధులు శుభ్రం చేస్తూ స్మశాన వాటికలో ఉన్న వ్యర్థపదార్థా లను తొలగించినట్లు తెలిపారు. విద్యార్థి దశలో ఉండే సేవా కార్యక్ర మాలు అలవాటు చేసుకునేందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ బేరి అరవింద్ కుమార్ ఉపసర్పంచ్ శిబిరాన్ని సందర్శించి విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరభద్రరావు, బంగారాజు, ప్రసాద్, ధర్మరాజు, మంజు భార్గవి, రమేష్, సీతారామ్ తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - అనపర్తి : పార్టీ క్యాడర్ అంతా వివిధ పదవుల్లో నియమితులైన నాయకులకు సహకరించి పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కమిటీ పదవుల్లో నియమితులైన నియోజకవర్గానికి చెందిన నేతల పేర్లు, పదవులు ఎమ్మెల్యే సత్తి ప్రకటించారు.వైయస్సార్ సిపి రాష్ట్ర సెక్రటరీ అద్దంకి ముక్తేశ్వరరావు (సంపర), కొల్లాటి ఇజ్రాయిల్(వడిశలేరు), రాష్ట్ర సేవాదళ్ విభాగ సెక్రటరీ చిర్ల వీర్రాఘవరెడ్డి(అనపర్తి), రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం సెక్రటరీ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి, ఊలపల్లి), రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా సుందరపల్లి సుధాకర్ బాబు (పైన) నియమితులైనట్టు ఎమ్మెల్యే తెలిపారు.

విదేశీ ఉద్యోగ కల- కౌశల్ కార్యక్రమం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అంతర్జాతీయ ఉద్యోగ నియామకాల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అంతర్జాతీయ కౌశల్ మహోత్సవ కార్యక్రమం విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకునే వారికి ఈ అవకాశం చాల మంచిదని, ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో పలు అంతర్జాతీయ సంస్థలలో గల వివిధరకాల నియామకాలుకు అభ్యర్థులను నేరుగా ఎంపికచేస్తారు. ఈ డ్రైవ్ లో పాల్గొనడానికి ఆశక్తి గల యువతి యువకులు ఆన్లైన్ ద్వారా తమ తమ వివరాలను ముందుగా ఈనెల 16 వ తేదీ లోపు రిజిస్టర్ చేసుకోవాలని, తద్వారా ఈ అవకాశాన్ని అందరు ఉపయోగించుకోవాలని జిల్లా నైపుణ్యాధికారి ఎన్. కొండల రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హతలు: పిజి, బి.టెక్, డిప్లొమా, డిగ్రీ, ఐటిఐ, 1 నుండి ఏదైనా ఉన్నత విద్యార్హతలు కలిగిన ఎవరైనా అర్హులని ఆయన ఈ సందర్భంగా అన్నారు. విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం ఆధారంగా మంచి వేతనాలు ఉండే అవకాశం ఉందని అయన తెలిపారు. ఆశక్తి గల వారు మరిన్ని వివరాలకు 9581810049, 9948995678 లో సంప్రదించగలరు.

ఎన్టీఆర్ గృహాల బిల్లు చెల్లించని జగన్ సర్కార్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలలో పేదల కలల సాకారం చేసి ఎన్టీఆర్ గృహాల పెండింగ్ బిల్లులను జగన్ సర్కార్ చెల్లించకపోవడం నిరంకుశ పాలనకు అద్దం పడుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం లొల్ల, అంకంపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి,రచ్చబండ కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలోనే సుమారు 1400 కుటుంబాలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలిపారు.పెండింగ్ బిల్లులే చెల్లించని ముఖ్యమంత్రి జగన్ కొత్త గృహాల ఏం పూర్తి చేస్తారని ప్రశ్నించారు.ఈ నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గృహాలు చేతి వేళ్ళ మీద లెక్కపెట్టేవి మాత్రమే నిర్మించారని కేంద్రం ప్రకటిస్తే జగన్ అబద్దపు లెక్కలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఆత్రేయపురం మండలంలో చాలా గ్రామాలలో ఇసుక ర్యాంపులు తెరువక ఇసుక కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వైసీపి నాయకుల అక్రమ ఇసుక వ్యాపారం మాత్రం జోరుగా సాగుతుందని సత్యానందరావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లా అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు ఇతోధికంగా తోడ్పాటు నివ్వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సి.ఎస్.ఆర్ ఫండ్స్ వినియోగంపై జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి పరిశ్రమ వారి వార్షిక ఆదాయంలో రెండు శాతం నిధులను విద్యా, వైద్యం, తదితర మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాల్సి ఉందన్నారు. ఇప్పటికే కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు స్వచ్ఛందంగా ఖర్చు చేస్తున్నాయని, వినియోగిస్తున్న నిధులు పనుల వివరాలు జిల్లా యంత్రాంగానికి తెలియచేయకపోవడం, దుర్వినియోగం జరుగుతుందన్నారు. పరిశ్రమల యాజమాన్యం సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా చేపట్టే పనుల వివరాలను ముందస్తుగా జిల్లా యంత్రాంగానికి తెలియజేసి ఆమోదం పొందాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ఆమోదంతో చేసే నిధుల వినియోగానికి సెక్షన్ 80జి సర్టిఫికెట్‌ను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఓ బి. శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఉయ్యాల ఆదిశేషు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అర్. త్రినాధ రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ.ఇ కె.వెంకటేశ్వర్లు, భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎ.లక్ష్మి, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి ద్వారా అధిక దిగుబడి

విశాలాంధ్ర -పెంటపాడు: పొలంబడి ద్వారా రైతులు సాగు ఖర్చును తగ్గించుకుని అధిక దిగుబడి పెంచుకునే దిశగా వ్యవసాయ శాఖ అధికారులు, రైతుల కృషి అభినందనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. బుధవారం పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో డా.వై ఎస్ ఆర్ క్లస్టర్ పోలంబడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్య మంత్రి పాల్గొన్నారు. ఆకుతీగ పాడు గ్రామ పొలాల వద్ద పొలంబడి కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి , జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పాల్గొని రైతులు,రైతు సంఘాలు రైతు నాయకులతో మాట్లాడారు. రైతులతో పంటసాగు , తది తర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో ఇక్కడ చేసిన చాలా మంచి ఫలితాలు ఇచ్చిందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పొలంబడి ద్వారా వారు పొందిన అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి వో దాసి రాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె .శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, తహశీల్దారు జి వి శేషగిరి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి. మురళీకృష్ణ , మార్టేరు పరిశోధ పరిశోధన కేంద్రం సైంటిస్టులు ,కే వి కే హెడ్ మల్లికార్జున్ రావు, సర్పంచ్ దాసం వెంకటేశ్వరరావు , ఎంపీపీ , రైతులు తది తరులు పాల్గొన్నారు.

జగన్ పై యుద్ధానికి సిద్ధం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్రంలో అరాచక పాలన, పోలీసు రాజ్యం నడుస్తోందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. వారి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నియంతృత్వ పాలనకు పోలీసు అధికారులు కొమ్ము కాస్తున్నారని, అర్ధరాత్రి గోడలు దూకి పడక గదిలోకి వెళ్ళి టీడీపీ మహిళా నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అలాంటి పోలీసు అధికారుల చిట్టా సిద్ధం చేస్తున్నామని టీడీపీ అధికారంలోకి వచ్చాక వారందరి సంగతి తేల్చేస్తామని హెచ్చరించారు. రాజ్యాంగబద్ధంగా పనిచేయాలన్న ఇంగిత జ్ఞానం లేకపోతే ఎలా అని గోరంట్ల ప్రశ్నించారు. రాష్ట్రంలో శాండ్, ల్యాండ్,వైన్, మైన్ లో జగన్ సరికొత్త దోపిడీకి తెరలేపారని మండిపడ్డారు. రామోజీరావు నిర్వహించే మార్గదర్శిపై ఫిర్యాదులు లేకపోయినా సిఐడి అధికారులను పంపించి ఆయనను వేధిస్తున్నారని అన్నారు. కాలువలు నిర్మించకపోతే కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తామని గోరంట్ల హెచ్చరించారు.

కాట్రేనికోనలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

విశాలాంధ్ర - కాట్రేనికోన : గడపగడపకు వైసీపీ కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ కాట్రేనికోనమండలంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.గెద్దనపల్లి శివారు బక్కివారిపేటలో సీసీ రోడ్డు, దొంతికుర్రు పంచాయతీలో సొసైటీ బిల్డింగ్, రోడ్ శంకుస్థాపనలు చేశారు. కందికుప్ప పంచాయతీలోని గాజింగితిప్పలో కమ్యూనిటీ హాల్ భవనానికిపల్లంకుర్రు శివారు లైన్ పేటలో సిసి రోడ్‌లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ప్రజలకు సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం, అభివృద్ధి పనులు చేయడమే ప్రభుత్వ చేయమని ఆయన అన్నారు. ఈకార్యక్రమాల్లోతూర్పు డెల్టా చైర్మన్ యేడిద చక్రపాణిరావు,, ఎంపిపి పాలేపు లక్ష్మి ధర్మారావు, వైస్ ఎంపిపిలు యేడిది అరుణ సుబ్బారావు, సానబోయిన నాగేశ్వరరావు, మండల కన్వీనర్ నల్ల నరసింహమూర్తి, సర్పంచులు దంతులూరి కృష్ణంరాజు, చల్లగల వెంకటలక్ష్మి అప్పారావు, గెద్దాడి ఈశ్వరి వెంకటేశ్వరరావు, నాతి అలివేణి, మండల ఆర్‌బికే చైర్మన్ నాతి సత్యనారాయణ, కాశి హనుమంతరావు, కాట్రేనికోన సొసైటీ అధ్యక్షులు జగడం బాలయోగి, వనచర్ల సత్యం శెట్టి, పాలెపు ధర్మరావు, యేడిది లక్షణరావు, వడ్డీ శ్యామ్, వరసాల చిన్నరావు, కొప్పిశెట్టి శ్రీను, వైస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గెద్దాడి గుణవేణు కుమార్, మోత అంజినేయులు, బొజ్జ నాని, సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు బూత్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

గడపగడపకు ఎమ్మెల్యే పొన్నాడ

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన పంచాయతి సచివాలయం2 లచ్చిరాజు చెరువు లోగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై ప్రజలు ఏకరువు పెట్టగా తీరుస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలెపు లక్ష్మీ ధర్మారావు, స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, నియోజకవర్గ వ్యవసాయ సలహాదారులు నడింపల్లి సూర్యనారాయణ రాజు, మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు సాంసాని నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు జగడం బాలయోగి, జనిపల్లి నాని, వడ్డీ శ్యామ్, కాశి హనుమంతరావు, పాలెపు ధర్మారావు, బొమ్మిడి శ్రీను, అయితాబత్తుల శ్రీను, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మానవతా విలువలు అందించటంలో రెడ్ క్రాస్ సొసైటీ ముందంజ

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం సమాజంలో నిరుపేద బలహీన వర్గాల వారికి మానవతా సేవలు అందించడంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ముందంజలో ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశపు హాల్ నందు జిల్లాస్థాయి రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సమావేశం డిఆర్ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రెడ్ క్రాస్ సొసైటీకి అవస రమైన ఆర్థిక వనరులను అందిం చడంలో సభ్యులు కీలకమైన పాత్ర పోషించాలన్నారు. వాతావరణ మార్పులు ప్రభావాలను అరికట్టడంలో మరియు వాయు కాలుష్య స్థాయిని తగ్గించే చర్యలపై యువతకు విద్యార్థులకు అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పిఎస్ శర్మ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి రెడ్‌క్రాస్ సొసైటీలకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కార్యక్ర మాలు రాబోయే రోజుల్లో నిర్వహిం చాలని నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పీవీ రాజు,మేనేజింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.